www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 10, ఏప్రిల్ 2025 పేజీలు: 04



తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామంలో

# రైతులు పండించిన ప్రతీ గింజా.. కొనుగోలు చేస్తాం..



- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- దళారులను నమ్మి మోసపోవద్దు
- కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
- క్వింటాకు 500 బోనస్ చెల్లింపు
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొరూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 09:

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని తొర్రూర్ మండలంలో వెలికట్ట, రాయపర్తి మండలంలోని కోలన్ పలి, కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామాల్లో ఐకెపి మిగతా 2లో..





రాయపర్తి మండలం కోలన్‌పల్లిలో, పక్క చిత్రంలో కొడకండ్ల మండలం రామవరం గ్రామం



## నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా సలేశ్వరం జాతర

- ఐటీడీఏ మరియు ట్రైబల్ వెల్ఫేర్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు


5

# నల్లమల్లలో పబ్బ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు



- తరలిరానున్న వేలాది భక్తులు ఆంజనేయ స్వాములు
- ఏర్పాట్లు చేస్తున్న చైర్మన్ దశావత్ రాములు మరియు పాలక మండలి సభ్యులు

2లో..





Focus NewsTab 2nd_Focus NewsTab 2nd.qxd 4/10/2025 7:57 AM Page 1







# రైతులు పండించిన ప్రతి గింజనూ కొంటాం..







(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని, రైతులకు అవసరమైన, బస్తాలు. తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికీ సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని. మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చేసి చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## నల్లమల్లలో పబ్బతి ఆంజనేయ స్వామి
# జయంతి ఉత్సవాలు

**అచ్చంపేట, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 9:** నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన పిలిస్తే పలికే భక్తుల కొంగుబంగారంగా పిలువబడుతున్న శ్రీపబ్బతి మద్దిమడుగు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఈనెల 10నుంచి 12వరకు కార్యక్రమాలు అంగరంగ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వైభవంగా ఆంజనేయ మాలధారణ ధరించిన భక్తులు 41 రోజుల పాటు కఠోర మాల దీక్ష చేపట్టి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు మాలవిరవణ కార్యక్రమం చేస్తారు. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యధికంగా హాజరు కారున్నారు. హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం నుండి 52 కిలోమీటర్ల దూరంలో మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయం. ఉన్నది.

### స్వామి వారి చరిత్ర..

రాష్ట్రంలో పవిత్ర పుణ్య క్షేత్రాలలో ఒకటైన నాగర్ కర్నూల్ జిల్లాలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఒకటి. పచ్చదనానికి నిలయమైన నల్లమల కొండలపై ప్రవహించే కృష్ణా నది ఉత్తర వాహినిగా పశ్చిమ భాగాన దుందుభి నది సంభవించు రెండు నదుల కలయిక నడుమ 12కి.మి దూరంలో ప్రకృతి రమణీయ దృశ్యముల నడుమ వెలసిన ప్రకృతి ఒడిలో సహజంగా ఒదిగిన మద్దిమడుగు పుణ్యక్షేత్రానికి కృష్ణానది ఒక ఆభరణం లాంటిదే. క్రీస్తు శకం 1120 కాలము నాడు అలనాటి ఆటవికులకు స్వయంభుగా స్వామి దర్శనం ఇచ్చి ఉండేనని చర్చించుకుంటారు.

### భక్తుల కొంగుబంగారం..

మద్దిమడుగు క్షేత్ర పాదాలను స్పర్శిస్తూ కదిలే కృష్ణమ్మ భక్తుల పాపాలను కడుగుతుందని శోభియ భారంగా కరివిందు చేస్తూ ఉంటుందని వారి నమ్మకం. ఆంజనేయ స్వామి వారిని మనస్ఫూర్తిగా సేవిస్తే తీరని బాధలు అడ్డు ఉండవని, గాలి, ధూళి లాంటి మానసిక బాధలు,మొండి వ్యాధులను నయం చేసే దేవుడిగా, సంతానార్తులకు సంతానాన్ని ప్రసాదించే ఇలవేల్పుగా మానసిక ఆందోళనలు హరించే స్వామిగా కొంగుబంగారంగా ఇలా కొలిచే భక్తులకు దేవదేవుడు కొనియాడ పడుతున్నాడు. స్వామివారికి 41 రోజులు నిష్ఠతో దీక్ష పరీక్షల్లో చేస్తే ఎలాంటి కోరికలు అయినా నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకు ప్రతి ఏడాది రెండు పర్యాయాలు భక్తులు శ్రీ హనుమాన్ దీక్షను వేలాదిగా సేకరిస్తూ ఉంటారు.

### అత్యంత శక్తిగా కోట మైసమ్మ..

అత్యంత మహిమాన్విత శక్తి క్షేత్రంగా మద్దిమడుగులో వెలసిన కోట మైసమ్మ అమ్మవారు అగ్రస్థానాన్ని వహిస్తుంది. ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటారు. సహస్ర కోటి లాభాలతో పిలుపు రద్దుకుంటున్న జగన్నాథ పంచేంద్రియాలను నిగ్రహిస్తూ భూతాత్మకమైన శరీరాన్ని భరిస్తూ ప్రకృతి శక్తులను నియంత్రిస్తూ కలియుగంలో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేయడానికి జగన్నాథ్ ఈ క్షేత్రం కోట మైసమ్మ అమ్మవారిగా అవతరించింది.

### జయంతి ఉత్సవ కార్యక్రమాలు..

మద్దిమడుగు ఆంజనేయ స్వామి జయంతి కార్యక్రమాలు ఈనెల 10నుంచి 12తారీఖు వరకు రోజువారీ కార్యక్రమాలు ఇలా జరగనున్నాయి. 10న గురువారం త్ర యోదశి అగ్ని ప్రతిష్టాపన-ధ్వజారోహణం రాత్రి 8 గంట లకు అశ్వవాహన సేవ, శివపార్వతుల కళ్యాణ మహో త్సవం, 11న గవ్యాంత పూజలు, వాస్తు పూజ, మన్య సూక్త హోమం, రుద్ర హోమం, గరుడ వాహన సేవ రాత్రికి లోక కళ్యాణం అర్థం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. 12న హనుమాన్ జయంతి ఉదయం 9గంటలకు స్వామివారికి 108 కలశ ములతో మహా స్నపనం, హనుమాన్ గాయత్రి హోమం హనుమాన్ మాల దీక్ష విరమణ. పూర్ణాహుతి

### ఏర్పాట్లు పూర్తి..

హనుమాన్ బ్రహ్మోత్సవాల సందర్భంగా మద్దిమడుగు ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, ఇతర ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ దేశవత్ రాములు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్సింలు తెలిపారు. నిత్య అన్నదానంకు భక్తుల నుంచి విరాళాలు కోరుతున్నామని, విరాళాలను బట్టి ప్రత్యేక దర్శనం కల్పించనున్నట్లు వివరించారు.

# గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అక్రమాలపై విచారణ జరపాలి

-జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన రాచాల



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా పనిచేస్తున్న భాష్యా నాయక్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మాట్లాడుతూ వనపర్తి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా కొన్నేళ్ల క్రితం నుంచి పని చేస్తున్న భాష్యానాయక్ పై మహిళా సంఘాలు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రం నుంచి రూ.5,000ల చొప్పున, సంవత్సరానికి రూ.10 లక్షలు వసూలు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఆ డబ్బును నగదు రూపంలో ఫోన్ పే ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నంబరుకు ఫోన్ పే చేయించుకున్నాడని, దీంతోపాటు మహిళా సంఘాల్లో పనిచేస్తున్న బుక్ కీపర్లు, సీసీలు కూడా బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. డీపీఎం భాష్యా నాయక్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి అతని ఫోన్ పే నంబరుకు లింకు ఉన్న అకౌంట్‌లో వీవోఏల నంబర్ల నుండి వచ్చిన డబ్బులపై మరియు సీసీ, బుక్ కీపర్ల ద్వారా వచ్చిన డబ్బులపై కూడా విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాచాల కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, గద్దం శేఖర్, రామన్ గౌడ్, రాందాస్ నాయక్, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్: మండల పరిధిలోని జగత్ పల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు యాదవ్ తెలిపారు. బిట్టి ఈశ్వర్ కు 12 వేలు, హిమబిందు కు 26 వేలు, బాల్ రెడ్డికి 22500, చెవ్వ వెంకటయ్య కు 16,000 విలువగల చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో చంద్రం నాయుడు, కృష్ణారెడ్డి, పర్వతాలు యాదవ్, వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, ఎంట్ల రవి, బోడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా 54వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 9



నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఏ సందర్భంగా 54 సంవత్సరాలు పూర్తి చేసుకుని 55వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం ఎన్ ఎస్ యు ఐ లో చాలామంది పెద్ద పెద్ద వాళ్ళు పని పనిచేసే ఈ రోజుల్లో ఎమ్మెల్యేలు మంత్రులు పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీలుగా పదవులు లభించడమే మాత్రమే కాకుండా విద్యార్థుల పక్షాన ఉంటూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు తోడునుండే విధంగా ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాలు పనిచేస్తున్నాయని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులు లద్దు యాదవ్ కార్యనిర్వాహణ అధ్యక్షులు కాట్రావత్ వినోద్ ప్రధాన కార్యదర్శి సోహెల్ అచ్చంపేట మండల అధ్యక్షుడు అంజి యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రామనాథం రాష్ట్ర యువజన కాంగ్రెస్ లీడర్ చైర్మన్ శత్రు నాయక్ బీసీ సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఆశన్న యాదవ్ అచ్చంపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం రఘురాం ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మైబెల్లి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ దశరథం అచ్చంపేట మండల అధ్యక్షులు బలరాం మహేష్ లాలూ నాయక్ దేవుల వెంకట్ రామ్ జగదీశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## మారకద్రవ్యాల నిరోధంపై అవగాహన అవగాహన సదస్సు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 9




బల్మూరు మండలం రాంనగర్ లో ఎన్ ఎస్ ఎస్ వేసవి కాలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు మారక ద్రవ్యాలు మరియు వాటి వినియోగం వల్ల జరిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ పరిగి రవి నిర్వహించడం జరిగింది. మారకద్రవ్యాలు నిరోధక అవగాహన సదస్సు సమన్వయకర్త డాక్టర్ జి లక్ష్మణ్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి ప్రోగ్రాం ఆఫీసర్ బి జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు మరియు బల్మోర్ మండల పోలీస్ వారితో కలిసి రాంనగర్ లో అవగాహన ర్యాలీని నిర్వహించి ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరిగి రవి మాట్లాడుతూ మారకద్రవ్యాల ద్వారా మానవ శరీరాలలో రోగ నిరోధక శక్తిని తగ్గడంతో పాటు ప్రజలు రోగాల బారిన పడతారు మరియు అనారోగ్యాలతో బాధపడుతూ ఇతర యాసనాలకు అలవాటు పడతారని దాని ద్వారా కుటుంబ పోషణలతో పాటు వారి కుటుంబ సంసారం చల్లా చదరమవుతుందని తెలియజేయడం జరిగినది యువత అమ్మతో పదార్థాలకు దూరంగా ఉండే బంగారు భవిష్యత్తు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ దూప్ సింగ్ డాక్టర్ కె అశోక్ కుమార్ కె కృష్ణ గోపాల్ మల్లయ్య గాయత్రి కిరణ్ డాక్టర్ బాలరాజు ప్రేమ్ నాయక్ అధ్యాపకేతర సిబ్బంది పి నర్సింలు చాంది రేణుక తదితరులు పాల్గొనడం జరిగినది.

## నాచారం డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా శ్రీ మూర్తి నాగరాజు

### నియామక పత్రం అందజేసిన.. ఏర్పుల నాగరాజు,చిదురాల స్వామి



నేటి ఫోకస్ న్యూస్, నాచారం: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాచారం డివిజన్ అధ్యక్షుడిగా శ్రీ మూర్తి నాగరాజు ఎన్నికయ్యారు. నాచారంలో డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఉప్పల్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు ఏర్పుల నాగరాజు,చిదురాల యాకస్వామి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ మూర్తి నాగరాజు , ప్రధాన కార్యదర్శి సతీష్ , కమిటీ సభ్యులు మధు, అనిల్, రవి, సురేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీ మూర్తి నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి, ఉప్పల్ కోఆర్డినేటర్లు వేర్పుల నాగరాజ్, చిదురాల యాకస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాచారం గ్రామ పెద్దలు గౌడెల్లి రామకృష్ణ, వేర్పుల నర్సింగ్ రావు, మింద్రాల స్వామి, పోగుల వెంకటరమణ రమణారెడ్డి, హరిబాబు, బండారి రఘు, ఐలోని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సంపత్ జన్మదిన వేడుక



నేటి ఫోకస్ న్యూస్, నాచారం: బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ యువ నాయకుడు సంపత్ యాదవ్ జన్మదిన వేడుకలు నాచారం తన ఆఫీసులోని తన శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ నాయకులు లద్ద భాను, ప్రసాద్ శాలువాతో సన్మానించి, కేకు కట్ చేసి సంపత్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యంలో తేమ శాతం నిర్దేశించిన వెంటనే తూకం వేయాలి

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతిచేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం వెల్టూర్ లో ఉన్న ఏఎంసి ధాన్యం గోడౌన్ సందర్శించి పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. సివిల్ సప్లై డిఎం జగన్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# అయ్యప్ప క్షేత్ర ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

**-తండ్రి పాపయ్య గారి కొండారెడ్డి స్మారకార్థం కుమారుల ఔదార్యం.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మించే హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్ర ఆలయ నిర్మాణానికి స్వర్గీయ పాపయ్య గారి కొండారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు భారీ ఔదార్యం చాటారు. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు నేతృత్వంలో ఆలయ క్షేత్ర నిర్మాణానికి విరాళాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం కమిటీ సభ్యులతో కలిసి స్వర్గీయ పాపయ్య గారి కొండారెడ్డి సతీమణి భారతమ్మ, వారి కుమారులు సునీత కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు 2,51,116 రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించి తమ తండ్రిపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ పాపయ్య గారి కొండారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రార్థించారు. కార్యక్రమంలో సభ్యులు బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, వేముల సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, పెంటయ్య, భాస్కర్, రఘునాథ్ రెడ్డి, వేముల సంతోష్, భీమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# రావుల పరామర్శలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి పరామర్శించారు. వనపర్తి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ఆవుల శ్రీను తండ్రి ఆవుల పెంటన్న వయోభారంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఆయన మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆవుల శ్రీను తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఖిల్లా గణపురం మండలంలో గుండెపోటుకు గురై మృతి చెందిన గొడుగు రాములు దశదినకర్మకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. వనపర్తి పట్టణంలోని 23వ వార్డుకు చెందిన ఉపాధ్యాయురాలు వివిఎస్ కళావతి దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి వారి కుమారుడు మురళి, పాండు లను ఓదార్చారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ఎండి గౌస్, నందిమల్ల రమేష్, సబిరెడ్డి యుగంధర్ రెడ్డి, సయ్యద్ జమీల్, జోహేబ్ హుస్సేన్ , వహీదు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో మున్సిపల్ సిబ్బంది పనితీరు భేష్



**-గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది భారీగా వసూళ్లు.**

**-మునుపటి ఏడాది కంటే కోటికి పైగా అదనంగా వసూలు.**

**-మున్సిపల్ సిబ్బందిని అభినందించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లకు సిబ్బంది బాగా పనిచేశారని వారిని అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గత ఏడాది కంటే కోటి రూపాయలు అదనంగా వసూలు చేశారని తెలిపారు. 2023 -24లో 4.43 కోట్ల ఆస్తి పన్ను వాసులు కాగా 2024-25 లో 5.55 కోట్లు వసూలు అయినట్లు ఆయన తెలిపారు. నల్ల పన్నుల విషయానికి వస్తే 2023- 24 లో 35.63 లక్షలు వసూలు కాగా 2024 - 25 లో 1. 27 కోట్లు వసూలు చేసి మొండి బకాయిలను రాబట్టినట్లు ఆయన తెలిపారు. సెల్ఫ్ అ సెస్మెంట్, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, టై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవనాల అనుమతులు మొత్తం కలిపి 11.29 కోట్ల వసూలు చేసి మునిసిపాలిటీ ఆదాయాన్ని సమకూర్చారని తెలిపారు. అలాగే ఈ ఏడాది పన్నుల వసూళ్లు చేయడంలో వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు మునిసిపల్ సిబ్బంది 19 బృందాలుగా ఏర్పడి బకాయి దారులకు నోటీసులు ఇచ్చి మైక్ ఆటోల ద్వారా అనౌన్స్మెంట్ చేయడం వినియోగదారుల ఫోన్లకు బల్క్ మెసేజ్లు పంపడం వంటివి చేయడంతో పాటు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శానిటేషన్ వాహనాల ద్వారా పన్ను చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# రేషన్ షాపుల్లో సమయపాలన పాటించాలి

**-తహసిల్దార్ సరస్వతి.**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



రేషన్ దుకాణాలలో సమయపాలన పాటించాలని తహసిల్దార్ సరస్వతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 2,18 నంబర్ గల రేషన్ షాప్ లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకు అనుగుణంగా రేషన్ డీలర్లు 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు బియ్యం లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. తూకాల్లో మోసాలు చేస్తే సహించమని ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ గణేష్ పాల్గొన్నారు.


# నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా సలేశ్వరం జాతర

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)– ఏప్రిల్ 9:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల అడవిలో లోతట్టు ప్రాంతంలో వెలిసినటువంటి సలేశ్వరం లింగమయ్య స్వామిని నల్లమల్ల అడవిలోని ప్రజలు మరో అమర్నాథ్ యాత్ర గా భావించి పిలుచుకునే సలేశ్వరం జాతర ఎత్తయిన కొండలు పచ్చని చెట్లు, పక్షులు కిలకిల తో అలహాదాకారమైన వాతావరణము స్వభావపు ఏర్పడిన లింగమయ్య స్వామిని భక్తితో పాదయాత్ర స్వామి నామా స్మరణలతో జపిస్తూ చిన్న పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వారి వరకు అందరూ ఈ స్వామి వారిని దర్శించుకుంటారు ఈ జాతర నల్లమల్ల అడవుల్లో సంవత్సరానికి ఒకసారి జరుపుకునే సలేశ్వరం జాతరగా దీన్ని నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా కూడా పేరుగాంచినది. ఈ యాత్రను సాహసాలతో కూడినది. సంవత్సరానికి ఒకసారి జరుపుకునే సలేశ్వరం జాతర జిల్లా అధికారులు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తారు. నల్లమల్ల అమర్నాథ్ యాత్ర సలేశ్వరం జాతర ఏర్పాట్లపై నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం లోని ప్రతి సంవత్సరము చరిత్ర పౌర్ణమి జరిగే సలేశ్వరం జాతరకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మరియు అదనపు కలెక్టర్ దేవా సహాయము జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఏర్పాట్లను పరిశీలించి జిల్లా అధికారుల సమన్వయం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ చెంచు ప్రజలు ఆరాధ్య దైవం సలేశ్వరం లింగమయ్య జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 11 12 13 తేదీల్లో మూడు రోజులపాటు జరుపనున్న నేపథ్యంతో ప్రజలకు కావలసిన సదుపాయాలను వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించి దట్టమైన నల్లమల్ల అడవి ప్రాంతంలో లోయల్లో కొలువై ఉన్న లింగమయ్య దర్శనానికి ఇతర రాష్ట్రాలు, రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుండి నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు ప్రజలు తరలి వస్తారని సలేశ్వరం జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని జాతర రోజుల్లో వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జాతరలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించడంతోపాటు ఎక్కడ కూడా ఆపరిశుభ్రత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మరియు అదే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ మరియు బందోబస్తు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు భక్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగినది. సలేశ్వరం జాతరకు జిల్లాలతో పాటు ఆయా ప్రాంతాల నలుమూలల నుంచి భక్తులు ఎక్కువగా వస్తారని ప్రజలకు సరిపడా రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు జాతరకు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు ఎప్పటికప్పుడే చేయాలని సూచించడం జరిగినది సలేశ్వరం జాతర సమయంలో ఎక్కడ ఎలాంటి అవాచనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉండాలని అటవీశాఖ అధికారులు సరైన రోడ్ల సౌకర్యం కల్పించాలని మూడు రోజుల పాటు జరుగుతున్న జాతరలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని డ్రైవర్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు గత ఎడాది అనుభవం ఉన్న దుస్థితి ఉంచుకొని సరైన చర్యలు చేపట్టాలని ఐటిడి అధికారులను ఆదేశించడం జరిగినది. సలేశ్వరం జాతర నోడల్ ఆఫీసర్గా అచ్చంపేట ఆర్డిఓ మాధవి పనిచేస్తున్నట్లు వివరించడం జరిగినది.

---

# పర్మినెంటె కానీ జీవితానికి సెటిల్మెంటా?

- ప్రభుత్వ ఉద్యోగాల వేటలో విలువైన కాలాన్ని, జీవితాన్ని కోల్పోతున్న చాలా మంది యువత
- ప్రభుత్వ ఉద్యోగమే జీవితానికి సెటిల్మెంట్ అనే భ్రమలో నేటి సమాజపు పోకడ
- సెటిల్మెంట్ అనే భ్రమలో తమలోని సహజ నైపుణ్యాలను ,సామర్థ్యాలను కోల్పోతున్న నేటి తరం..
- సెట్టిలవ్వాలంటే ప్రభుత్వ ఉద్యోగమేనా?
- ఇది నేటి యువత మదిలో నాటుకుపోయిన ఒక నిజం కానీ వాస్తవంగా మారింది.
- ప్రతీ తరం మనసులో ఒక్కటే కోరిక
- 'పర్మినెంట్ గవర్నమెంట్ జాబ్ రాకపోతే లైఫ్ సెటిల్ కాదు"



**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 09:**

ఇది యువత కలల్ని, సృజనాత్మకతను ఒకే దారిలో నడిపిస్తోంది. కానీ ఓ పర్మినెంట్ జాబ్ కోసం పడుతున్న ప్రయాణం నీ ఎదుగుదలకు బంధనంగా మారితే? తనలో దాగిన అనంత శక్తిని విస్మరించి ప్రయాణం చేస్తే? అది ఎంత వరకు నిన్ను గమ్యానికి తీసుకెళ్తుంది?

**సెట్టిల్మెంట్ అంటే ఏంటి?**

సెటిల్మెంట్ అంటే సమాజంలో స్థిరంగా ఒక స్థితిలోకి చేరుకోవడం. ఉద్యోగం, పెళ్లి, ఇల్లు, స్థిర ఆర్థిక పరిస్థితి, పిల్లలు–ఇవన్నీ కలిగి ఉన్నప్పుడే మనల్ని "సెటిల్డ్" అని పిలుస్తారు. కానీ ఇది నిజంగా జీవితానికి అర్థాన్ని ఇస్తుందా . మనిషి జీవితం ఒక స్థిరమైన స్థితిలో నిలబడగలదా? ప్రస్తుత ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలు, టెక్నాలజీలు, ఉద్యోగాలు, సంబంధాలు అన్నీ ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో, సెటిల్మెంట్ అనే భావన పూర్తిగా మారింది సమాజపు సెటిల్మెంట్ కోణం మానసిక దోపిడీ సమాజపు ఒత్తిళ్లు, తల్లిదండ్రుల ఆశలు, గౌరవం, పరువు అనే చట్రంలో యువత తమ స్వంత లక్ష్యాల బదులు "గవర్నమెంట్ జాబ్, సెటిల్మెంట్" అనే మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఏళ్ల తరబడి ఒకే పరీక్ష కోసం జీవితాన్ని త్యాగం చేయడం కోచింగ్ సెంటర్లలో జీవితాన్ని గడపడం ఆర్థిక భారం, కుటుంబ ఒత్తిడితో మానసిక క్షోభ కొన్ని సార్లు తీవ్ర నిర్ణయాల దాకా చేరడం సెటిల్మెంట్ ఒక భ్రమలో మిగిలిపోయిన జీవితాలు సెటిలవడం అంటే మనిషి తనను తాను కంఫర్ట్ జోన్లో ఉంచుకోవడం అది ఎదుగుదలకు అడ్డుగోడ.

**సెటిల్మెంట్ అనేది..**

ప్రభుత్వ ఉద్యోగమా? పెళ్లి, పిల్లలా? బంగళాలు, కార్లా? లేక స్వేచ్ఛా ఆలోచన లకా? ఆత్మవిశ్వాసానికా? ఆత్మసంతృప్తికా? "సమాజం సెటిల్మెంట్‌ను ఓ ఫిక్స్‌డ్ అడ్రస్‌గా చూస్తుంది కానీ అది ఓ దృక్పథం!" విద్యను పరీక్షలకే పరిమితం చేయడం అత్యంత ప్రమా దకరం. నైపుణ్యం ఉన్నవారు పరీక్షలలో విఫలమవుతున్నారు. పరీక్షలో విజేతలు జీవితంలోని ఒత్తిడికి భరించలేక పోతున్నారు. సమాజపు ఫలితాలపైనే ఆధారపడే వ్యక్తిగత విలువలు ఇది చాలా ప్రమాదకరం. ప్రత్యామ్నాయ దారులు

**ఎంటర్‌ప్రెన్యూర్షిప్:** స్వయం ఉపాధి, ఉపాధి సృష్టి డిజిటల్ ఫ్రీలాన్సింగ్: ఇంటి నుంచే గ్లోబల్ మార్కెట్‌లో పనులు

**స్టార్టప్‌లు:** సృజనాత్మకంగా సమస్యల పరిష్కారం

**సేవాధారిత కెరీర్లు:** ఉపాధ్యాయవృత్తి, స్వచ్ఛంద రంగం, మానవ సేవ "వైఫల్యం కంటే భయంకరం ప్రయత్నించకపోవడమే."

సెటిల్మెంట్ అంటే జీవితాన్ని స్టాప్ చేయడం కాదు.. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నించండి, కానీ దానిని మాత్రమే జీవితం అనుకోవద్దు. మీ సామర్థ్యాన్ని, కలల్ని త్యాగం చేయకండి. ఈ నాటి యువత టెక్నాలజీ, డిజిటల్ ప్రపంచం, గ్లోబల్ అవకాశాల మధ్య పెరుగుతున్నారు. కాని అదే సమయంలో, అధిక ఒత్తిడి, భయాలు, అనిశ్చితి మధ్య జీవిస్తు న్నారు. ఇలాంటి సమయంలో సెటిల్మెంట్ అనే మాయకు లోనవడం ప్రమాదకరం.

**అందువల్ల:**

ఒక్క ఉద్యోగం కాదు, స్థిరమైన నైపుణ్యాలు అవసరం. ఒక్క సర్టిఫికేట్ కాదు, జీవితాంతం నేర్చుకునే జిజ్ఞాస అవసరం. ఒక్క లక్ష్యం కాదు, పదే పదే లక్ష్యాలను పునర్నిర్మించుకునే ధైర్యం అవసరం. విజ్ఞానం మరియు పరిపక్వతే నిజమైన సెటిల్మెంట్. సెటిల్మెంట్ అనేది మన మనసులో ఉండే ఒక స్థితి. అది భయాలకు గురవకుండా, అవకాశాలను అంగీకరించే ధైర్యం. అది నిత్య మార్పును ఆహ్వానించే విజ్ఞానం. మనం ఏ స్థాయిలో ఉన్నా, ఎదుగుదలకి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంచాలి. జీవితం పర్మినెంటె కాదు. ఇది పల్లకిలో ప్రయాణించేది కాదు , అందుకే, "పర్మినెంటె కానీ జీవితానికి సెటిల్మెంటా?" అనే ప్రశ్న మనలో ప్రతి రోజూ మారాలనే తపనను రేకెత్తించాలి. జీవితం ఒక ప్రయాణం. సెటిల్మెంట్ అనే గమ్యం లేదు గమ్యం అనేది ప్రతి దశలో మారుతూ ఉంటుంది. సామర్థ్యం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం ఇవే నిజమైన సెటిల్మెంట్. నిత్యం నేర్చుకుంటూ, కొత్తగా ఆవిష్కరించుకుంటూ ముందుకు సాగడమే శాశ్వత సెటిల్మెంట్. జీవితం నది ప్రవాహం లాంటిది నిత్యం నదిలో కొత్త నీరు ప్రవహిస్తున్నట్టే మనిషి జీవితంలో కూడా నిత్యం కొత్త ఆలోచనలో, అవకాశాలు, మనుషులు, మార్గాలు వస్తూనే ఉంటాయి. నేర్చుకోవడం ఆపినప్పుడే ఓడిపోవ డం ఆరంభమవుతుంది "జీవితం ఒక సెటిల్మెం ట్ కాదని తెలుసుకున్న రోజు... నిజమైన ప్రయాణం మొదలవుతుంది." "సెటిలవ్వడానికి కాదు నిత్యం నేర్చుకోవడానికి నిన్ను నువ్వు ఉన్నతంగా మార్చుకోవడానికి యువత ప్రయత్నించాలి."

**జి.అజయ్ కుమార్**
**కాలమిస్ట్.**

